ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-07-2025,సోమవారం

## లోక్ సభలో నేడు ఆపరేషన్ సింధూర్ పై ప్రత్యేక చర్చ



**న్యూఢిల్లీ, జూలై28 :** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా నేడు లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్ పై ప్రత్యేక చర్చ జరగనుంది.కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతికార చర్యలపై ఉభయ సభల్లోనూ 16గంటల ప్రత్యేక చర్చకి సమయం కేటాయించారు.ఈ రోజు లోక్‌సభలో,రేపు రాజ్యసభలో ఈ అంశంపై వాడివేడి చర్చ జరగనుంది.ఈ చర్చ కోసం ఎన్డీయే,ఐఎన్‌డీఐ కూటములు సమగ్రంగా సిద్ధమవుతున్నాయి.జాతీయ భద్రత–విదేశాంగ విధానాలపై మక్కువ ఈ చర్చలో పహల్గామ్ ఉగ్రదాడి,ఆపరేషన్ సిందూర్ అంశాలతో పాటు జాతీయ భద్రతా విధానాలు,విదేశాంగ విధానాలపై కూడా విశ్లేషణ జరుగనుంది. ఉగ్రవాదంపై భారత వైఖరి,గూఢచార విభాగాల సమాచారం, అంతర్జాతీయ స్పందన వంటి అంశాలపై సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేయనున్నారు.ఈ సందర్భంగా కేంద్రం తీసుకున్న చర్యలను ప్రభుత్వం సమర్థించనుంది,మరోకవైపు విపక్షాలు సమగ్ర సమీక్ష కోరే అవకాశం ఉంది.చర్చలో ప్రధాని మోదీతో పాటు కీలక నేతల హాజరు ఈ చర్చకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,హోంమంత్రి అమిత్ షా,విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ హాజరుకానున్నట్లు సమాచారం. భద్రతా పరంగా దేశాన్ని బలోపేతం చేయడంలో కేంద్రం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ప్రధాని కీలక వ్యాఖ్యలు చేసే అవకాశం ఉంది.ఈ చర్చతో పార్లమెంట్ వేదికగా దేశ భద్రతపై సమగ్ర చర్చ జరగనుండగా,ప్రజల దృష్టి ఇప్పుడు ఈ చర్చపై నిలిచింది



## నేడు తెలంగాణ క్యాబినెట్ భేటీ.

**హైదరాబాద్, జూలై28:** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఇవాళ మధ్యాహ్నాం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరగనుంది.ఈ సమావేశం పలు కీలక అంశాలకు వేదిక కానుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ముసాయిదా,రైతుల సమస్యలు,కొత్త పాలసీలపై చర్చ జరగనుంది.తాజా రాజకీయ పరిస్థితుల్లో ఈ భేటీకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.కాళేశ్వరం పై ఘోష్ కమిషన్ నివేదిక–సంచలనం?కాబినెట్ భేటీలో అత్యంత ఆసక్తికర అంశంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌పై ఘోష్ కమిషన్ అందించనున్న నివేదిక నిలవనుంది.ఈ నివేదికలో పలు అక్రమాలు,వ్యవస్థాపిత లోపాలు ఉన్నట్లు సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది.ఈ అంశంపై మంత్రివర్గం లోతుగా చర్చించి,అవినీతిపై చర్యలు తీసుకునే దిశగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ఇది బీఆర్ఎస్ హయాంలో జరిగిన పనులపై కీలక ప్రశ్నలు రేపే అవకాశం ఉంది.రైతుల సమస్యలు, >>2



## శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద నీరు

.పోతిరెడ్డిపాడు నుంచి నీటి ప్రవాహం

.విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీరు విడుదలైంది.

.దిగువ ప్రాంతాల అధికారులను అప్రమత్తంగా ఉండమని సూచించారు.

**శ్రీశైలం, జూలై28 :** కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో కృష్ణా నదిలో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగింది.దీంతో సుంకేశుల,జూరాల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది.ప్రస్తుతం ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1,02,580 క్యూసెక్కుల వరద వస్తోంది.ఔట్‌ఫ్లో 1,13,115 క్యూసెక్కులు గానమోదైంది.వరద నీటి ప్రవాహం పెరగడంతో డ్యాం గేట్ల ద్వారా నీరు దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు.ఒక గేటుద్వారా 26,698 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు విడుదల చేశారు.ఇదిదిగువ ప్రాంతాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయం.పోతిరెడ్డిపాడు నుంచి నీటి ప్రవాహం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.దీంతో రాయలసీమ ప్రాంతంలో సాగు మరియు తాగునీటి అవసరాలకు సాయం అందుతోంది.ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు విడుదల చేశారు.కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31,102 క్యూసెక్కుల నీరు విడుదలైంది.ఈ విడుదలలతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా కొనసాగుతోంది.నీటిమట్టం పరిస్థితి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885అడుగులు.ప్రస్తుతం 882 అడుగుల వద్ద నీటిమట్టం ఉంది.పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 198.81 టీఎంసీలు నిల్వగా ఉన్నాయి.వరద నీరు పెరగడంతో దిగువ ప్రాంతాల అధికారులను అప్రమత్తంగా ఉండమని సూచించారు.సాగు అవసరాలు తీర్చడానికి,తాగునీటి సరఫరా మెరుగుపరచడానికి అధికారులు నీటి నిర్వహణలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు.నీటిని విడుదల చేయడం వల్ల శ్రీశైలానికి ఇన్‌ఫ్లో పెరిగింది.

## తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న మెడికల్ మాఫియా దారుణాలు

**హైదరాబాద్, జూలై28:** తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ మాఫియా ఆగడాలు సర్కారి విభాగాలను సవాల్ చేసే స్థాయికి వేరాయి.రెండు రాష్ట్రాల్లో ఇప్పటికే అక్రమ కిడ్నీ మార్పిడి ఆపరేషన్లతో పాటు అడ్డా కూలీలపై కొత్త వాక్సిన్ల ప్రయోగం జరుగుతుండగా ఇదే సమయంలో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు, అక్రమ సరోగసీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐవిఎఫ్ పేరట చైల్డ్ ట్రాఫికింగ్ కూడా వెలుగు చూడడం సంచలనం రేపింది.శాస్త్ర, సాంకేతిక రంగంలో అనేక ఆవిష్కరణలకు నిలయంగా మారి సైన్స్ సిటీగా పేరుగాంచిన హైదరాబాద్ వైద్య రంగంలో తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందించే నగరంగా కూడా పేరుగాంచడం




తెలిసిందే. ఇదే సమయంలో హైదరాబాద్లో పాటు ఎపిలోని ఇంకొన్ని పట్టణాల లోనూ వైద్య పరంగా సౌలభ్యాలు పెరగడం వుంచడం విదితమే.తెలుగు రాష్ట్రాల పోలీసు >>2

## టీసీఎస్‌లో 12,000 ఉద్యోగాల తొలగింపు




**న్యూఢిల్లీ, జూలై28 :** భారతదేశపు అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 2025-26 ఆర్థిక సంవత్సరంలో తమ గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌లో 2 శాతం,అంటే సుమారు 12,000 ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది.ఈ నిర్ణయం సంస్థను భవిష్యత్తుకు సిద్ధంగా 'మార్చడం,సాంకేతిక మార్పులకు అనుగుణంగా అజైల్ ఆపరేషన్స్‌ను నిర్మించడం లక్ష్యంగా ఉంది.ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)వంటి కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులు,కొత్తమార్కెట్ల విస్తరణ, మరియు వర్క్‌ఫోర్స్ పునర్వ్యవస్థీకరణ ఈప్రక్రియ లోభాగం.శ్రామికశక్తి తగ్గింపుమరియు ఇంటిగ్రేషన్ టీసీఎస్ ఈ తొలగింపులను ప్రధానంగా మిడిల్,సీనియర్ మేనేజ్‌మెంట్ స్థాయిలలో చేపడుతోంది.జూన్ 2025 నాటికి సంస్థలో 6,13069 మంది ఉద్యోగులు ఉన్నారు.ఈ2శాతం తొలగింపు సుమారు12,200మందిని ప్రభావితం చేస్తుంది.సీఈవో కె.కృతివాసన్ ప్రకారం,ఈనిర్ణయం ఏఐ ఆధారిత ఆటోమేషన్ వల్ల కాదు,కానీ సంస్థ భవిష్యత్ నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగులను రీస్కిల్ చేయడంలో సవాళ్ల కారణంగా తీసుకున్నది.మేము ఏఐ వల్లఉద్యోగాలను తగ్గించడం లేదు.నైపుణ్యాల అమితం,రీడెప్లాయ్‌మెంట్ సాధ్యం కాని సందరా ఈనిర్ణయం తీసుకుంటున్నాం,అని ఆయన స్పష్టం చేశారు.కొత్త విధానం మరియు బెంచ్ నిర్వహణ టీసీఎస్ ఇటీవల కొత్త హెచ్ఆర్ విధానాన్ని అమలు చేసింది. ఇందులో ఉద్యోగులు సంవత్సరానికి కనీసం 225 బిల్లబుల్ రోజులు పనిచేయాలి, బెంచ్ టైమ్‌ను 35 రోజులకు పరిమితం చేయాలి. ఈ విధానం ఉద్యోగులను ప్రాజెక్టులలో నిరంతరం నిమగ్నం చేయడం, సంస్థ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఉంది.అయితే,ఈ విధానం ఉద్యోగులలో ఆందోళన కలిగించింది, ముఖ్యంగా సోషల్ మీడియాలో ఉద్యోగ భద్రతపై చర్చలు జరిగాయి.ప్రభావిత ఉద్యోగులకు మద్దతు టీసీఎస్ ప్రభావిత ఉద్యోగులకు సమగ్ర >>2

## ఏపీ లో పెట్టుబడికి ఎవర్సెండై కార్పొరేషన్




**విజయవాడ, జూలై28 :** సీఎం చంద్రబాబుతో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తాన్ ఏ.కె.నాథన్ భేటీ మలేషియాకు చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎవర్సెండై కార్పొరేషన్ బెర్హాద్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ తాన్ ఏ.కె.నాథన్ ముఖ్యమంత్రితో సమావేశంఅయ్యారు.ఆంధ్రప్రదేశ్లో అత్యాధునిక ఫాబ్రికేషన్ ఫ్యాక్టరీతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు అంశంపై ఇరువురి మధ్య చర్చ జరిగింది.ఈ ఫ్యాబ్రికేషన్ ఫ్యాక్ట దీని విశాఖ లేదా కృష్ణపట్నంలో ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్టు ఎవర్సెండై చైర్మన్ వివరించారు.దాదాపు 2లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను ఏర్పాటుచేయాలని భావిస్తున్నట్టు ఎవర్సెండై ప్రతిపాదించింది.ఈ కొత్త ఫ్యాక్టరీను వ్యూహాత్మకంగా ముఖ్యమైన ప్రాంతంలో ఏర్పాటు చేసి దేశమంతటా ఫ్యాబ్రికేషన్ ఉపకరణాలను రవాణా చేసేందుకు వీలుగా ఎవర్సెండై ఆలోచన చేస్తోంది. ప్రతిపాదిత పెట్టుబడి ద్వారా రాష్ట్రానికి పరిశ్రమల్లో వృద్ధి,ఉద్యోగావకాశాలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది.అటు అమరావతి రాజధాని నిర్మాణంలో మౌలికసదుపాయాల ప్రాజెక్టుల్లోనూ భాగస్వామ్యం అవుతామని ఎవర్సెండై ఆసక్తిని తెలిపింది.అలాగే రాష్ట్రంలోని ఐఐటీ తిరుపతి, ఐఐఐటీ శ్రీ సిటీ వంటి సంస్థలతో కలిసి స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ సెంటర్‌స్థాపన పైనాఎవర్సెండై చైర్మన్ ముఖ్యమంత్రితో చర్చించారు.గతంలో బుర్జ్ ఖలీఫా, పెట్రోనాస్ టవర్ సహా చెన్నైలోని డీఎల్ఎఫ్ డౌన్‌టౌన్ తారామణిప్రాజెక్టు,గుజరాత్లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ఫ్యాబ్రికేషన్ పనుల్లోనూ పాల్గొన్నట్టు ఎవర్సెండై వివరించింది.

## ఫేషియల్ రికగ్నిషన్ తో చేయూత


**హైదరాబాద్, జూలై28 :** తెలంగాణలో చేయూత పెన్షనర్లకు గుడ్ న్యూస్.జూలై29 నుంచి ఫేషియల్ రికగ్నిషన్ విధానం ద్వారా పెన్షన్లు పంపిణీ చేయనున్నారు. వేలిముద్రలు సరిగా లేకపోవడం, మోసాలను నివారించేందుక ఈ నిర్ణయం తీసుకున్నారు.తొలిదశలో పోస్టా ఫీసుల ద్వారా పెన్షన్‌పొందే 23 లక్షల మందికి ఇది వర్తిస్తుంది. దీనికోసం ప్రత్యేక యాప్,కొత్త స్మార్ట్‌ఫోన్లు,శిక్షణ వంటి ఏర్పాట్లు పూర్తయ్యాయి.ఫేషియల్ రికగ్నిషన్ సాధ్యం కానివారికి బయోమెట్రిక్ లేదా గ్రామ కార్యదర్శుల ద్వారా పెన్షన్ అందజేస్తారు.ఈ కొత్త విధానంతో పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.తెలంగాణలో చేయూత పెన్షను తీసుకునే వారికి గుడ్ న్యూస్. ఇక నుంచి పెన్షన్లు తీసుకునే సమయంలో ఇబ్బందులు ఉండవు. జూలై 29 నుండి ముఖ గుర్తింపు (ఫేషియల్ రికగ్నిషన్) విధానం ద్వారా చేయూత పెన్షన్లను పంపిణీ చేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ వినూత్న పద్ధతి ద్వారా 44 లక్షల మంది లబ్దిదారులకు పారదర్శకంగా పెన్షన్లు అందజేయటమ ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.వృద్ధులకి పెన్షన్




అందకుండానే ఓటు..? బయోమెట్రిక్ సమస్యల నివారణకు ముఖ గుర్తింపు విధానంప్రస్తుతం అమలులో ఉన్న బయోమెట్రిక్ విధానంలో కొన్ని సవాళ్లు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా, చాలా మంది వృద్ధుల వేలిముద్రలు అదృశ్యం కావడంతో వారికి పెన్షన్లు అందడం లేదు. అంతేకాకుండా, కొంతమంది పెన్షనర్ల నిధులను ఇతరులు మోసపూరితంగా కాజేస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి, ప్రభుత్వం టీజీ ఆన్లైన్ సంస్థ సాంకేతిక సహకారంతో ముఖ గుర్తింపు విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.మొదటి దశలో >>2

## మేడారం జాతరకు రూ.5 కోట్లు విడుదల

**హైదరాబాద్, జూలై28:** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మకు ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. భక్తులు, వీఐపీల కోసం రూ.5 కోట్లతో గెస్ట్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నారు. 2026 జనవరి 28 నుంచి31 వరకు జాతర జరుగుతుంది.కాకతీయ రాజుల కాలం నుంచి వస్తున్న ఈ జాతరకు కోటిమందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా.ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగువేసింది.ములుగు జిల్లాలో ఈ జాతర జరుగుతుంది.ముఖ్యంగా జాతర సమయంలో భక్తులు,వీఐపీలు బస చేయడానికి వీలుగామేడారంలో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికి నాలుగునూట్ల గెస్ట్‌హౌస్ నిర్మాణానికి ఆర్అండ్ బీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్ అనుమతులు ఇచ్చారు. గెస్ట్‌హౌస్ నిర్మాణంతో భక్తులకు మెరుగైన వసతులు ఈ గెస్ట్‌హౌస్ నిర్మాణం,జాతర నిర్వహణలో సౌకర్యాలను గణనీయంగా మెరుగు పరుస్తుంది. గెస్ట్ హౌస్ నిధుల మంజూరు వెనుక మంత్రి సీతక్క కృషిఉందని.ఆమె ప్రయత్నాల ఫలించాయని స్థానికంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.కుంభమేశాను తలపించే ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాదిమంది భక్తులకు



ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లుపటిష్టంగా.ప్రణాళికాబద్ధంగా ఉండాలని మంత్రిసీతక్క అన్నారు.జాతరలో తాగునీటిసరఫరా,మరుగుదొడ్ల ఏర్పాటు,విద్యుత్ శాఖ సేవలు,రోడ్ల మరమ్మతుల పై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి ప్రత్యేక నిధులు కేటాయించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు.గత మేడారం జాతరకు సుమారు కోటి మందికి పైగా భక్తులు హాజరైనట్లు అధికారులు అంచనా వేశారు. ఇది జాతర ప్రాముఖ్య తను,దాని నిర్వహణకు అవసరమైన వనరులను తెలియజేస్తుంది.ఈ భారీ సంఖ్యలో వచ్చేభక్తులకు తాగునీరు, పారిశుద్ధం. వైద్యసేవలు,రవాణా సౌక ర్యాలు వంటి ప్రాథమిక వసతులు కల్పించడం పెద్దసవాలు.కొత్తగా నిర్మించనున్న గెస్ట్‌హౌస్,ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి భక్తులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందిస్తుంది.గిరిజన గౌరవానికి ప్రతీకగా మేడారం జాతరఇది జాతర నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు,గిరిజన >>2



## నాపై బీజేపీ హైకమాండ్ కు తప్పుడు సమాచారం ఇచ్చారు : రాజాసింగ్

**హైదరాబాద్, జూలై28:** నిత్యంపై ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ మీడియాలో కనిపించే తెలంగాణ బీజేపీనాయకుడు రాజాసింగ్, మరోసారి తనదైన శైలిలో మాట్లాడారు. బీజేపీ హైకమాండ్‌కు తనపై తప్పుడు ఆరోపణ,సమాచారం ఇచ్చి,నా రాజీనామాను ఆమోదించేలా చేశారని రాజాసింగ్ వాపోయారు.నేను తిరిగి బీజేపీలో చేరేందుకు ప్రయత్నించడం >>2

## ఏ దేశం కూడా తమ ఆర్థిక వ్యవస్థను ఆపేయాలని అనుకోదు..విక్రమ్



**న్యూఢిల్లీ, జూలై28 :** ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధం కారణంగా పశ్చిమదేశాలు(యూరోపియన్ యూనియన్, అమెరికా, బ్రిటన్,మొదలైనవి) రష్యాపై తీవ్ర ఆంక్షలు విధించాయి.ముఖ్యంగా చమురు, గ్యాస్ వంటి శక్తి వనరులపై ఆ ఆంక్షలు దృష్టి సారించాయి.అయితే ఈ ఆంక్షల మధ్య భారత్ రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుంటోంది.ఇది పశ్చిమ దేశాలకు అసంతృప్తిని కలిగించింది.పశ్చిమ దేశాలు రష్యా చమురు కొనుగోలును కొనసాగించడం ద్వారా ఆ దేశానికి ఆదాయం లభిస్తున్నదని,అది యుద్ధానికి నేరుగా మద్దతుగా మారుతుందని ఆరోపిస్తున్నాయి.వారు భారత్‌ను కూడా రష్యా చమురును తగ్గించమని సూచిస్తున్నారు.దీనిపై తాజాగా భారత్ స్పందించింది.పశ్చిమదేశాల విమర్శలనుయూకే లోనిభారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తోసిపుచ్చారు. ఏ దేశం కూడా తమఆర్థిక వ్యవస్థను ఆపేయాలని అనుకోదని వ్యాఖ్యానించారు.బ్రిటిష్ రేడియోస్టేషన్ టైమ్స్ రేడియోతో దొరైస్వామి మాట్లాడుతూ.. భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అని తెలిపారు. దేశ అవసరాల్లో 80 శాతం దిగుమతులపైనే అధారపడుతున్నట్లు చెప్పారు. రష్యా నుంచి చౌక ధరకు చమురు దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. అవసరాల మేరకు డిస్కౌంట్‌పై చమురును ఎలా కొనుగోలు చేయకుండా ఉంటాం.?అని ప్రశ్నించారు. పశ్చిమ దేశాలు భారత్ పై విమర్శలు చేస్తున్నాయన్నారు. మేం ఏం చేయాలని పశ్చిమ దేశాలు >>2



## శ్రీవారిని దర్శించుకున్న వెంకయ్య నాయుడు

**తిరుమల, జూలై28:** తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు భక్తుల హృదయాలను తాకుతున్నాయి. సోమవారం ఉదయం వెంకయ్యనాయుడు తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన వెంకయ్యనాయుడు, శ్రీవారి దర్శనం లో వీఐపీల దర్శనంపై స్పందించారు. వీఐపీలు తిరుమలకు ఏడాదికి ఒకసారి మాత్రమే రావాల ని సూచించారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు ఈనియమాన్ని పాటించాల్సి నఅవసరం ఉందని తెలిపారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చేందుకు ఈ సూచన చేశారు. టీటీడీ నిధుల్ని శ్రీవారి భక్తుల కోసం, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మాత్రమే వినియోగించాలని, ఈనిధు విషయం లో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు. కుటు ంబ సభ్యులతో ఊరికో గుడి, బడిఉండాలని, బడి బాధ్యత ప్రభుత్వానికి ఉంటే, గుడి బాధ్యత టీటీడీ తీసుకోవాలని వ్యాఖ్యానించారు. అంతక ముందు వెంకయ్యనాయుడు సోమవారం ఉద యం వీఐపీ బ్రేక్‌దర్శనం లో స్వామివారిని దర్శించుకున్నారు.

## నాపై బీజేపీ హైకమాండ్ కు తప్పుడు సమాచారం ఇచ్చారు

>> లేదని, అయితే తెలంగాణలో పోరాడే నాయకులు కావాలని పేర్కొన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రావు మంచి రచయిత అని కానీ పోరాడే నాయకుడు కాదని అన్నారు. తెలంగాణ బీజేపీకి కావాల్సింది పోరాడేది యోధులని, రచయితలు కాదనిఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఎందుకు బీజేపీ పార్టీ ఓడిపో యింది, దీనికిఎవరు కారణం? ఎవరు వెన్నుపోటు పొడిచారు, అనేది ఐబీరి పోర్టులు తెలుస్తుందని, దాన్ని చూడాలని బీజేపీ హైకమాండ్ ను రాజాసింగ్ కోరారు. రాజీనామాను ఆమోదించిన బీజేపీ కాగా రాజాసింగ్ రాజీనామాను బీజేపీ హైకమాండ్ ఆమోదించింది. దీంతో ఆ పార్టీపై రాజాసింగ్ తనదైన శైలిలోస్పందించారు. తనపై తప్పుడు ప్రచారం చేసి, లేనిపోని విషయాలను పార్టీ అధిస్థానానికి చెప్పడం వల్లే తనరాజీనా మాను హైకమాండ్ ఆమోదించిందని ఆయనవి మర్శించారు. పార్టీలోనమ్మకంగా పనిచేసేవారిని దూరం చేసుకోవడం విచారకరమన్నారు.

## ఏ దేశం కూడా తమ ఆర్థిక వ్యవస్థను ఆపేయాలని అనుకోదు..విక్రమ్

>> కోరుకుంటున్నాయి. ?మా ఆర్థిక వ్యవస్థను స్విచ్ఛాఫ్ చేసుకోవాలా అంటూ ప్రశ్నించారు. భారత్ తన చమురు దిగుమతుల విషయంలో స్పష్టమైన ధోరణిని తీసుకుంది. దేశ శక్తి భద్రత, ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా, ఏ దేశం నుండైనా తక్కువ ధరలో నాణ్యమైన సరఫరా లభిస్తే, దానిని వ్యతిరేకించాల్సిన అవసరం లేదని భారత ప్రభుత్వ వాదన.

## తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న మెడికల్ మాఫియా దారుణాలు

>> విభాగాలనుఇలా వైద్య పరంగా హైదరాబాద్లో పాటు విజయవాడ, వైజాగ్, గుంటూరు నగరాలు ముందంజలో వుండగా దీనిని అందిపుచ్చుకుంటూ దేశ, విదేశాలలో మంచి పేరు, ప్రఖ్యాతులను అందుకుంటున్నాయి. అయితే ఇదంతా నాణానికి ఒకవైపుగా చెప్పాలి. ఇంకోవైపు మెడికల్ మాఫియా ఆగడాల గురించి ఎంతచెప్పినా తక్కువేననే విధంగా మారింది. ఇప్పటికే అక్రమ కిడ్నీ పరేషన్ల తెలుగు రాష్ట్రాల పోలీసు విభాగాలను కుదిపేస్తున్నాయి. తాజాగా హైదరాబాద్లో ఆలకనంద ఆసుపత్రిలో వెలుగుచూసిన అక్రడ కిడ్నీ ఆపరేషన్ల వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అనేక నగరాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఈ స్కాంలో అరెస్టయ్యారు. ఆక్రమ కిడ్నీ ఆపరేషన్లకు ముందు వెలుగు చూసిన క్లినికల్ టెస్టు మరీ దారుణంగా వుంటున్నాయి. కొన్ని ఔషధ కంపెనీలు కొత్త వాక్సిన్లను అడ్డా కూలీలపై ప్రయోగించడం, ఈ సందర్భంగా కొందరు మరణించడం. పిల్లలు లేని దంపతులకు సరోగసి విధానం పలుమార్లు వివాదాలకు తావిచ్చింది. ఈ సందర్భంగా పలు కంపెనీలపై కేసులు కూడా నమోదయ్యాయి. దీని తరువాత అక్రమ లింగ నిర్ధారణ. లింగ నిర్ధారణను కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు నిషేధం విధించినా ఇది ఆగడం లేదు. దీని తరువాత సరోగసి స్కాం. పదేళ్ల నుంచి సరోగసి స్కాం కొనసాగుతోంది. పిల్లలు లేని దంపతులకు సరోగసి విధానం ద్వారా పిల్లలను అందించేందుకు ఉద్దేశించిన ఈ విధానం వైద్య పరంగా సాధించిన అభివృద్ధి. అయితే దీనిని సృష్టి సహా కొన్ని అసుపత్రులు దుర్వినియోగం చేయడం వైద్య రంగానికి మాయనిమచ్చలా మారింది. సరోగసి కోసం బీద, మధ్య తరగతికి చెందిన కొందరు మహిళలను కొందరు దళారులు మోసం చేస్తూ దండిగా సంపాదిస్తున్నారు. వీరికి కొన్ని అనుపత్రుల యాజమాన్యాలు సహకరిస్తున్నాయి. 2023లో వైజాగ్, హైదరాబాద్లోని సృష్టి ఆసుపత్రిలో ఈ గోల్ మాల్ గుట్టు రట్టయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో అప్పట్లో వైజాగ్ సిటీలోని యూనివర్సల్ సృష్టి అనుపత్రి ఆక్రమంగా శిశువుల విక్రయాలకు పాల్పడడం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపింది. ఇదే సృష్టి ఆసుపత్రి తాజాగా ఐవిఎఫ్ పేరిట వైల్డ్ ట్రాఫికింగ్కు పాల్పడడం పోలీసులను పాక్కు గురిచేసింది. సృష్టి ఆసుపత్రి సాగించిన అనైతిక విధానం తెలుగు రాష్ట్రాల్లో కొన్ని బడా అనుపత్రుల్లో కొనసాగుతున్న అడ్డగోలు విధానాలను మరోసారి తెరపైకి తెచ్చింది. అప్పట్లో వైజాగ్ గర్భంతో వున్న ఓ వితంతువు ప్రసవించాక తనకు పుట్టిన మగ బిడ్డను ఆసుపత్రి యాజమాన్యానికి ఇచ్చేసి ఒంటరిగా ఇంటికి రావడంతో శిశువు విషయమై ఆరా తీసిన కుటుంబ సభ్యులు అసలు విషయం తెలుసుకుని దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సృష్టి ఆసుపత్రి గోల్మాల్ వ్యవహారాలు రట్టయ్యింది. తాజాగా ఇదే ఆసుపత్రిలో మరో దారుణం రట్టయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న మెడికల్ మాఫియా దారుణాలు తమకు పిల్లలు లేకపోవడంతో ఈ దంపతులు రెండేళ్ల క్రితం ఈ ఆసుపత్రి 56 శిశువులను దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో పిల్లలులేని దంపతులకు అమ్మినట్లు తేలింది. హైదరాబాద్ సృష్టి



ఆసుపతిలో అద్దె గర్భం కోసం పదిలక్షల రూపాయలు చెల్లించి మోసపోయిన దంపతుల ఉదంతం వెలుగుచూసింది. పెళ్లయి చాలా కాలం అయినా తమకు పిల్లలు లేకపోవడంతో ఈ దంపతులు వైజాగ్ సిటీలో గల తమ ఆసుపత్రిలో మరో మహిళ ద్వారా అద్దె గర్భంతో పిల్లలను కనే సౌకర్యం కల్పిస్తామని నమ్మించి పదిలక్షల రూపాయలు తీసుకుంది. ఇందులో భాగంగా వైజాగ్లోని ఓ వితంతువును ఆక్రమంగా సరోగసి ఊబీలో సృష్టి ఆసుపత్రి ఆమెకు మగ శిశువు పుట్టగానే శిశువును తీసుకుంది. అనంతరం ఆ మహిళకు కొంత నగదు ఇచ్చి ఇంటికి పంపింది. ఈ వ్యవహారంపై కాగా ఒప్పందంలో భాగంగా ఆ శిశువును సృష్టి ఆసుపత్రి యాజమాన్యం హైదరాబాద్ కు చెందిన దంపతులకు ఇవ్వాల్సి వుండగా అలా చేయకుండా అధిక డబ్బులకు ఆశపడి శిశువును కోల్కతా లోని వేరే దంపతులకు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కూపీలాగిన వైజాగ్ సిటీ పోలీసులు కోల్కతా దంపతుల వద్ద వున్న శిశువును స్వాధీనం వేసుకుని, కన్నతల్లి ఒడికి చేర్చారు. ఇలా 56 శిశువులను ఈ ఆసుపత్రి అనేక మంది దంపతులకు అమ్మినట్లు కనుగొన్న పోలీసులు ఇందులో 40కి పైగా శిశువులను స్వాధీనం చేసుకుని హోంకు తరలించారు. ఈ మొత్తం వ్యవహారం రెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. దీనికి సంబంధించిన సృష్టి ఆసుపత్రికి ముందు 2017 జూన్లో తొలిసారిగా హైదరాబాద్ లోని సాయికిరణ్ అనే కార్పొరేట్ ఆసుపత్రిలో సరోగసిస్కాం వెలుగు చూడడం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. అప్పట్లో వెలుగు చూసిన స్కాంలో 48 మంది మహిళలు సరోగసి ద్వారా గర్భం దాల్చగా, 30 మంది మహిళలపై దీనికి సంబంధించిన ప్రయోగాలు జరిగినట్లు నిర్ధారణ అయ్యిం ది. ఇక తాజా విషయానికి వస్తే కొన్ని అసుపత్రుల్లో యువకుల మంచి వీర్య కణాలు, యువతుల నుంచి అండా లను అక్రమంగా సేకరిస్తూ వాటిని ఫ్రిజ్ నేస్తూ ఐపిఎఫ్ ద్వారా తమ వద్దకు పిల్లల కోసం వచ్చే దంపతులకు వాడుతున్నట్లు పోలీసులు తెచ్చారు. హైదరాబాద్లో వెలుగుమాసిన స్కాం ఈ తరహాలోనే వుండడం గమనార్హం.

## తీవ్ర ఒత్తిడిలో మా బ్యాటర్లు అద్భుతంగా ఆడారు

**మాంచెస్టర్, జూలై28:** భారతజట్టు కెప్టెన్ శుభ్ మన్‌గిల్ పేర్కొన్న విధంగా, ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా భారీ స్కోర్ చేయలేకపోవడమే గెలుపు దూరమయ్యే కారణమైందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సెట్ అయిన బ్యాటర్లు తమ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయా రని, ఆదశలో వేగంగా వికెట్లు పడిపోవడం జటు కు అనుకూలంగా లేదన్నారు. అయినప్పటికీ రెం డో ఇన్నింగ్స్‌లో భారత ఆటగాళ్ల ప్రదర్శించిన పోరాటం, ఓటమిని తప్పించేందుకు చేసిన కృషి ప్రశంసనీయమని చెప్పారు. ఈ టెస్ట్ ఆదివారం మాంచెస్టర్ వేదికగా ముగిసింది. మ్యాచ్ చివరి రోజునటీమిండియా జట్టుగట్టి పోరాటంతోమ్యాచ్ ను డ్రాగా మలచడంలో విజయవంతమైంది. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా చేసిన అసాధారణ బ్యాటింగ్, ఒత్తిడిలో గట్టి ప్రద ర్శన చేసి జట్టును ఓటమినుంచి గట్టెక్కించాయి. శుభ్‌మన్‌గిల్ ఈ ఇద్దరు ఆల్‌రౌండర్లను ప్రత్యేక ంగా ప్రశంసించారు. జట్టు సమావేశంలోఈమ్యాచ్ అనంతరం మాట్లాడిన శుభ్‌మన్‌గిల్ తమప్రదర్శ నపై సంతోషం వ్యక్తం చేశాడు. తీవ్ర ఒత్తిడిలో తమ బ్యాటర్లు అద్భుతంగా ఆడారని కొనియా డాడు. మాబ్యాటింగ్ ప్రదర్శనపట్ల చాలా సంతోష




ంగా ఉంది. గత రెండు రోజులుగా మాపై తీవ్ర మైన ఒత్తిడి ఉంది. వికెట్లు పడితే సమీకరణం మారే పరిస్థితి నెలకొంది. ఐదో రోజు వికెట్‌పై ఏం జరుగుతుందో? అనే ఆందోళననెలకొంది. ప్రతీ బంతి కీలకంగా మారింది. మేం ప్రతీబంతిని ఆడు తూ, ఆటను చివరి వరకు తీసుకెళ్లాలని అనుకు న్నాం. జట్టు సమావేశంలోఅదే మాట్లాడుకున్నాం. రవీంద్రజడేజా, వాషింగ్టన్‌సుందర్ అద్భుత బ్యాటి ంగ్‌తో సెంచరీలకు చేరువయ్యారు. వారి పోరాటా నికి గుర్తింపుగా శతకాలు పూర్తి చేసుకోవాలని భావించాం. ఈ క్రమంలోనే ముందుగా డ్రాకు అంగీకరించలేదు. ఈ సిరీస్‌లో ప్రతీమ్యాచ్ ఆఖరి సెషన్ వరకు జరుగుతుంది. చాలా నేర్చుకున్నాం. తొలి ఇన్నింగ్స్‌లోఒక జట్టుగా ఈ సిరీస్ మాకు ఎన్నో విషయాలను తెలియజేసింది. తదుపరిమ్యా చ్‌ను గెలిచి సిరీస్‌ను సమంచేయాలను కుంటు న్నాం. నిజాయితీగా చెప్పాలంటే గతంలో ఎన్ని పరుగులు చేశారనేది ముఖ్యం కాదు. వైట్ జెర్సీ ధరించి దేశం తరపున బరిలోకి దిగిన ప్రతీ సారి కొంత కంగారు ఉంటుంది. అది దేశం కోసం ఆడటం ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. నేను బ్యాటింగ్ చేసే ప్రతీ సారి మెరుగైన ప్రదర్శన చేయాలనుకుంటా. నా బ్యాటింగ్‌ను వీలైనంత మేరకు ఆస్వాదించాలనుకుంటాను. తొలి ఇన్నింగ్స్‌లో మేం మెరుగైన స్కోర్ చేశాం. కానీ మా బ్యాటర్లలో చాలా సెట్ అయిన తర్వాత ఔటయ్యారు. ఈ తరహా వికెట్లపై సెట్ అయిన బ్యాటర్లు భారీ స్కోర్లు చేయడం ముఖ్యం. దురదృష్టవశాత్తు అది జరగలేదు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఆ తప్పిదాన్ని సరిదిద్దుకున్నాం. బుమ్రా ఫిట్‌నెస్ గురించి వేచి చూడాలి. మేం మ్యాచ్ గెలుస్తున్నంత కాలం టాస్ గురించి పట్టించుకోం, అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

## టీసీఎస్‌లో 12,000 ఉద్యోగాల తొలగింపు

>> సహాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ఇందులో నోటీసు పీరియడ్ జీతం, సెవరెన్స్ ప్యాకేజీ, విస్తరించిన హెల్త్ ఇన్సూరెన్స్, అవుట్‌ప్లేస్‌మెంట్ సేవలు, కౌన్సెలింగ్ ఉన్నాయి. మేము ఈ ప్రక్రియను సానుభూతితో, జాగ్రత్తగా నిర్వహిస్తాం, అని కృతివాసన్ తెలిపారు. ఉద్యోగులను ముందుగా రీడెప్లాయ్ చేసే అవకాశాలను అన్వేషిస్తామని, అది సాధ్యం కాకపోతే కొత్త ఉద్యోగ అవకాశాల కోసం సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. మరియు సాంకేతిక పరివర్తన టీసీఎస్ గత కొన్నేళ్లుగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో భారీ పెట్టుబడులు పెడుతోంది. 5,50,000 మంది ఉద్యోగులకు బేసిక్ ఏఐ శిక్షణ, 1,00,000 మందికి అడ్వాన్స్‌డ్ ఏఐ శిక్షణ అందించింది. ఈ శిక్షణ కార్యక్రమాలు సంస్థను కొత్త సాంకేతిక డిమాండ్లకు అనుగుణంగా తయారు చేస్తున్నాయి. అయితే, ఆటోమేషన్ వంటి సాంకేతికతలు మాన్యువల్ టెస్టింగ్ వంటి సాంప్రదాయ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి, ఇది మిడిల్ మేనేజ్‌మెంట్‌లో సవాళ్లను సృష్టిస్తోంది. పరిశ్రమవ్యాప్త ప్రభావం ఈ తొలగింపులు భారత ఐటీ రంగంలోని విస్తృత సవాళ్లను ప్రతిబింబిస్తాయి. 283 బిలియన్ డాలర్ల ఐటీ సర్వీసెస్ రంగం ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆటోమేషన్, క్లయింట్ డిమాండ్లలో మార్పులను ఎదుర్కొంటోంది. క్లయింట్లు 2030ధర తగ్గింపును డిమాండ్ చేస్తున్నారని హెచ్‌ఎఫ్‌ఎస్ రీసెర్చ్ సీఈవో ఫిల్ ఫర్ష్ట్ పేర్కొన్నారు. ఈ ఒత్తిడి టీసీఎస్ వంటి సంస్థలను వర్క్‌ఫోర్స్ రీస్ట్రక్చరింగ్ వైపు నడిపిస్తోంది. ఉద్యోగి ఆందోళనలు మరియు సోషల్ మీడియా స్పందన సోషల్ మీడియాలో ఈ తొలగింపులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఒకఎక్స్ యూజర్ఇలారాశారు, టీసీఎస్ 12,000 మందిని తొలగిస్తోంది. ఇతర ఐటీ సంస్థల పరిస్థితి ఏమిటి? ఏఐ ఆటోమేషన్ వల్ల ఉద్యోగ నష్టం వాస్తవమైంది. మరో యూజర్ టీసీఎస్ బెంచ్ పాలసీని "ఉద్యోగుల సంవత్సరాల సేవను గౌరవించని" విధానంగా విమర్శించారు. ఈ విమర్శలు ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను హైలైట్ చేస్తున్నాయి. భవిష్యత్తు అంచనాలు టీసీఎస్ ఈ సవాళ్లను ఎదుర్కొంటూనే కొత్త మార్కెట్లలో విస్తరణ, ఏఐ డెప్లాయ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అప్‌గ్రేడ్‌లపై దృష్టి సారిస్తోంది. 2025 ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో సంస్థ 5,090 మంది కొత్త ఉద్యోగులను చేర్చుకుంది, ఇది దీర్ఘకాలిక వృద్ధికి నిబద్ధతను చూపిస్తుంది. అయితే, అట్రిషన్ రేటు 13.8కి పెరిగింది, ఇది గత త్రైమాసికంతో పోలిస్తే స్వల్ప పెరుగుదల. ఈ సందర్భంలో, సంస్థ టాప్ టాలెంట్‌ను నిలుపుకోవడంపై దృష్టి సారిస్తోంది.

## నేడు తెలంగాణ క్యాబినెట్ భేటీ.

>> పాలసీ మార్పులు చర్చలోకి క్యాబినెట్ భేటీలో రైతుల సమస్యలు కూడా ప్రధాన అంశంగా నిలవనున్నాయి. ఉచిత విద్యుత్, పంటల బీమా, ఎరువుల సరఫరా, మార్కెట్ ధరలు వంటి విషయాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. అలాగే, కొత్త పాలసీలు–పౌరసరఫరాల విభాగం, నీటి వినియోగం, ఉపాధి హామీ తదితర రంగాల్లో పాలసీ మార్పులపై కూడా మంత్రులు చర్చించనున్నారు. మొత్తంగా ఈ రోజు క్యాబినెట్ భేటీ తెలంగాణ రాజకీయ దిశను ప్రభావితం చేసే నిర్ణయాలకు వేదిక కానుంది.

## మేడారం జాతరకు రూ.5 కోట్లు విడుదల

>> సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ప్రభుత్వ నిబద్ధతను చాటిచెబుతుంది. తెలంగాణ సంస్కృతికి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల మహా జాతర తేదీలు ఇటీవల అధికారకంగా ఖరారయ్యాయి. ములుగు జిల్లా. తాడ్వాయి మండలం, మేదారంలోని పుణ్య క్షేతంలో 2026 జనవరి 26 నుంచి 31 వరకు నాలుగు రోజులు పాటు ఈ అద్భుతమైన పండుగ జరగమందని పూజారుల సంఘం వెల్లడించింది. ఆధ్యాత్మిక తేజస్సుతో వెల్లివిరిసే ఈ ఉత్సవం, లక్షలాది మంది భక్తులను ఆకర్షించి, దైవత్వాన్ని చాటి చెబుతుంది. మేడారం జాతర సుమారు 900 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన అపురూపమైన గిరిజన పండుగ. కాకతీయ రాజుల కాలంలో అన్యాయపు పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వంటి వనదేవతలు తమ ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేశారనే కథ ఈ జాతర వెనుక ఉంది. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ మహా జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఈ జాతరను తెలంగాణ కుంభ మేళాగా అభివర్ణిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగలలో ఒకటిగా ఇది గుర్తింపు పొందింది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో, పెద్ద జాతర మధ్యలో అంటే, 2025 ఫిబ్రవరిలో మేదారంలో మినీ జాతరను నిర్వహించారు. ఈ మినీ జాతర కూడా భక్తులకు వన దేవతల దర్శనం కల్పించే ఒక ముఖ్యమైన అవకాశంగా మారింది. ఈ మహా వేడుకకు దేశం నలుమూలల నుంచి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలైన రక్తిస్గర్. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక వంటి ప్రాంతాల నుంచి కూడా కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేస్తుంది.

## ఫేషియల్ రికగ్నిషన్ తో చేయూత

>> పోస్టాఫీసుల ద్వారా పెన్షన్లు పొందుతున్న 23 లక్షల మందికి మాత్రమే ఈ విధానం వర్తిస్తుంది. నగరాలు, పట్టణాల్లోని బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షన్లు పొందుతున్న 21 లక్షల మందికి ప్రస్తుత విధానమే కొనసాగుతుంది. ఈ కొత్త విధానం కోసం ప్రత్యేకంగా ఒక యాప్ రూపొందించారు. పోస్టుమాస్టర్లు, పోస్టుమ్యాన్లు, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లకు ఈ యాప్పు ఉపయోగించటంపై ఇప్పటికే ట్రైనింగ్ ఇచ్చారు. సుమారు రూ.13 కోట్లతో 6,000 మంది పోస్ట్మ్యాన్లు, పోస్టుమాస్టర్లకు కొత్త స్మార్ట్ఫోన్ల కొనుగోలుకు ఆర్డర్ ఇచ్చారు. పెన్షన్ పంపిణీలో నూతన విధానం ప్రారంభానికి ఏర్పాట్లు రాష్ట్రస్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ పూర్తి కాగా.. నేడు పోస్టల్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులకు శిక్షణ ఇస్తారు. అనంతరం వారు యాప్ను డౌన్లోడ్ చేసుకుంటారు. సోమవారం పెన్షన్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుంది. మంగళవారం (జూలై 29) నుంచి ఈ కొత్త విధానాన్ని ప్రారంభించాలని అన్ని జిల్లాలకు ఆదేశాలు జారీ చేశారు. లబ్దిదారులు పోస్టాఫీసుకి వెళ్ళినప్పుడు వారి ఫోటో తీసి ఆధార్లో ఉన్న ఫోటోతో సరిపోల్చి యాప్లో అప్లోడ్ చేస్తారు. ఆ తర్వాత వారికి పెన్షన్ చెల్లిస్తారు. ఒకవేళ ఎవరైనా ఫోటోలు తీయలేని పరిస్థితిలో ఉంటే, వారికి బయోమెట్రిక్ విధానం ద్వారా పెన్షన్ ఇస్తారు. ముఖ గుర్తింపు, బయోమెట్రిక్ రెండూ పనిచేయని సందర్భాలలో గ్రామ కార్యదర్శులు వేలిముద్రలు వేసి పెన్షన్ ఇప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కొత్త విధానం వల్ల పెన్షన్ పంపిణీలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం వస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## వినాయక చవితికి రెడీ అవుతున్న పెద్ది సాంగ్





**హైదరాబాద్, జూలై28:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం "పెద్ది. ఈ సినిమా గురించి ఇప్పటికే అనేక ఆసక్తికర విషయాలు వెలువడుతూ అభిమానుల్లో అంచనాలను అమాంతం పెంచేస్తున్నాయి. ఒక విభిన్నమైన స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం, క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో ఉంటుందని తెలుస్తోంది. గ్రామీణ వాతావరణంలో సాగే ఈకథలో, చరణ్ ఆట కూలీ అనే ప్రత్యేకమైన పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర ద్వారా రామ్ చరణ్ తన నటనా ప్రతిభను మరోసారి నిరూపించుకోబోతున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆకట్టుకుంటున్న ఫస్ట్ లుక్ గ్లింప్స్ ఇప్పటికే విడుదలైన పెద్ది ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో రామ్ చరణ్ మాసీవ్ గెటప్ సరికొత్తగా, శక్తివంతంగా కనిపించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఆయన లుక్, బాడీ లాంగ్వేజ్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా మారాయి. అంతేకాకుండా, ఫస్ట్ షాట్ పేరుతో విడుదలైన మూవీ గ్లింప్స్ పెద్ది పై అంచనాలను తారాస్థాయికి తీసుకెళ్లింది. చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఏఆర్ రెహమాన్ మ్యూజికల్ ట్రీట్ ఫస్ట్ సాంగ్ రిలీజ్ ఈ సినిమాకు ఆస్కార్ విజేత, సంగీత సంచలనం ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో ప్రధాన హైలైట్. రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న పాటలు అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని ధీమాగా ఉన్నారు. సినిమాలోని ప్రతి పాట ప్రేక్షకులను ఉర్రూతలూగించే విధంగా ఉంటుందని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. ఈ క్రమంలోనే, పెద్ది నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే విడుదల కానుందని సమాచారం. వినాయక చవితి సందర్భంగా వచ్చే నెల సెప్టెంబర్ 25న ఈ పాటను విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ పాట విడుదల కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## వార్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్ పై సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ క్లారిటీ

**బాలీవుడ్, జూలై28:** జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ కలిసి నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం వార్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ స్పై థ్రిల్లర్ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీ, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో, మేకర్స్ ప్రమోషనల్ ప్లాన్స్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్‌గా నటిస్తోంది. వార్ 2 పై భారీ అంచనాలు యష్ రాజ్ ఫిల్మ్స్ వారి స్పై యూనివర్స్‌లో వార్ 2 ఆరో సినిమా. గతంలో ఈ సిరీస్‌లో విడుదలైన ఏక్ థా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్, టైగర్ 3 వంటి సినిమాలు భారీ విజయాలు సాధించాయి. దీంతో వార్ 2పై ప్రేక్షకుల్లో అంచనాలు భారీగా ఉన్నాయి. ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ వంటి ఇద్దరు బిగ్ స్టార్స్ ఒకే తెరపై కనిపించడం ఈ సినిమాకు మరింత క్రేజ్ తీసుకొచ్చింది. ఈ కాంబినేషన్ చూడటానికి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ పై క్లారిటీ వార్ 2 తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించి గత కొద్ది రోజులుగా నెట్టింట వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈవెంట్‌ను విజయవాడలో నిర్వహించనున్నారని, జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ఈ కార్యక్రమానికి హాజరవుతారని ప్రచారం జరిగింది. అయితే, వార్ 2 తెలుగు పంపిణీ హక్కులను దక్కించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ వార్తలపై స్పందించింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ అధికారిక ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ పుకార్లను ఖండించింది. వార్ 2 ఈవెంట్ గురించి వస్తున్న కథనాలు పుకార్లు మాత్రమే. ఇప్పటివరకు ఈవెంట్ స్థలం నిర్ణయం కాలేదు. త్వరలోనే ఈవెంట్ గురించి నిర్ణయం తీసుకున్నాక అధికారికంగా ప్రకటిస్తాం" అని వారు స్పష్టం చేశారు. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్ గురించి ఉన్న గందరగోళానికి తెరపడింది. త్వరలో మేకర్స్ ఈవెంట్ ప్లాన్స్ గురించి అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఈ సినిమా కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## ఉత్కంఠభరిత పోరులో దివ్య దేశ్‌ముఖ్ దే పై చేయి



**బటుమి, జూలై28:** జార్జియాలోని బటుమిలో సోమవారం జరిగిన మహిళల చెస్ ప్రపంచ కప్ టైటిల్‌ను భారత యువ చెస్ క్రీడాకారిణి దివ్య దేశ్‌ముఖ్ గెలుచుకుంది. టైటిల్ పోరులో తన స్వదేశీయురాలు, ప్రముఖ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపీ ని టైబ్రేకర్లలో ఓడించింది. తొలి గేమ్ డ్రా కాగా, రెండవ రాపిడ్ గేమ్‌లో 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ అద్భుత విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చెస్ ప్రేమికులు 19 ఏళ్ల దివ్య దేశ్‌ముఖ్ మొదటి గేమ్‌ను డ్రాగా ముగించగా, రెండవ గేమ్‌లో కూల్‌గా, స్ట్రాటజిక్‌గా ఆడుతూ విజయం సాధించింది. దివ్య ఈ మ్యాచ్‌లో చూపిన మెచ్యూరిటీ, మౌలిక శక్తి, నైపుణ్యం ఆమెకు ఎంతో మంది అభిమానులను తెచ్చిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చెస్ ప్రేమికులు ఈ విజయాన్ని ఎంతో ఆనందంగా స్వాగతించారు.

## పహల్గామ్ ఉగ్రదాడిపై చిదంబరం వివాదాస్పద వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూలై28 :** పహల్గాం ఉగ్రదాడి వెనక దేశీయ ఉగ్రవాదులు ఉండొచ్చంటూ కాంగ్రెస్ నేత చిదంబరం చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీసింది. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన చిదంబరం, పహల్గాం ఉగ్రదాడి తర్వాత జాతీయ దర్యాప్తు సంస్థ ఏం చేసిందన్నది బయటపెట్టేందుకు కేంద్రప్రభుత్వం విముఖత చూపిస్తోందని ఆరోపించారు. ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను గుర్తించారా? వారు ఎక్కడి నుంచి వచ్చారు? అన్న ప్రశ్నలకు ఇంత వరకు సమాధానం లేదన్నారు. వారు దేశీయ ఉగ్రవాదులే కావొచ్చన్న సందేహాలూ ఉన్నాయని తెలిపారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని ఎలా అనుకుంటారు? దానికి ఆధారాలున్నాయా? అని కేంద్రాన్ని చిదంబరం ప్రశ్నించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో భారత్ వైపు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం వెల్లడించడం లేదని చిదంబరం ఆరోపించారు. ట్రంప్ ప్రటకనతో కేంద్రాన్ని విమర్శించిన చిదంబరం భారత్ పాకిస్థాన్ల మధ్య కాల్పుల విరమణ ప్రకటన



కూడా తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ కేంద్రాన్ని విమర్శించారు. చిదంబరం వ్యాఖ్యలపై బీజేపీ కౌంటర్. పహల్గాంపై చిదంబరం చేసిన వ్యాక్యల పై బీజేపీ నేతలుమండిపడ్డారు. పాకిస్థాన్ కు క్లీన్ చిట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ మరోసారి 3 ప్రయత్నాలు చేసింది అని బీజేపీ నేత అమిత్ మాలవీయ పేర్కొన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవా దాన్ని మన భద్రతాదళాలు తిప్పికొట్టిన ప్రతిసారీ కాంగ్రెస్ నేతలు భారత ప్రతిపక్ష నాయకుల్లా కాకుండా ఇస్లామాబాద్ డిఫెన్స్ లాయర్లుగా మాట్లాడుతారు ఎందుకో? అనిప్రశ్నించారు. శత్రు వును రక్షించేందుకు కాంగ్రెస్ ప్రయత్నం చేస్తూనే ఉందని చిదంబరంపై అమిత్ మాలవియా మండిపడ్డారు. రాహుల్ గాంధీ చైనా కమ్యూనిస్ట్ పార్టీతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నా రని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు అవినీతితో కళంకితమయ్యారని విమర్శించారు. వారు దేశాన్ని అమ్మేయాలని నిర్ణయించుకున్నారన్నారు. మోదీకి ఉన్న బయలమైన నాయకత్వాన్ని చూసి కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతున్నదని ఎద్దేవా చేశారు. చిదంబరం వ్యాఖ్యలకు శివసేన యుబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది కూడావిమర్శించారు. దశాబ్దాలుగా ఇలాంటి ఉగ్రదాడులకు పాక్ పాల్పడుతోందని అనడానికి తమకు ఎలాంటి రుజువు అవసరం లేదన్నారు.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD